క్లుప్తంగా

అర్బన్ మార్కెట్ సేవలు ఉపయోగించుకోండి



తెనాలిఅర్బన్: అర్బన్ మార్కెట్ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని మెప్మా సీఎంఎం విజయకుమారి పేర్కొన్నారు. తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులకు మార్కెట్ కల్పించేందుకు ప్రభుత్వం అర్బన్ మార్కెట్‌లను ప్రతినెలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా చివరి శుక్ర, శనివారాల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మెప్మా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా సూపర్‌స్టార్ జయంతి



తెనాలిటౌన్: సూపర్‌స్టార్, నటశేఖర్ కృష్ణ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని జైభీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కఠెవరపు దేవానంద్ పేర్కొన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ 83వ జయంతిని శనివారం జైభీమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వీఎస్సార్ కళాశాల ఎదురుగల బండ్‌పై ఉన్న సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్.కనకరాజు, యలమాటి నాని, తదితరులు ఉన్నారు.

బుర్రిపాలెంలో భారీ మెడికల్ క్యాంపు



తెనాలిరూరల్: సూపర్ స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకుని విజయవాడకు చెందిన ఆంధ్రా హాస్పటల్స్ ఆధ్వర్యంలో మహేష్‌బాబు స్వగ్రామం బుర్రిపాలెంలో శనివారం భారీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు సుమారు 146 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గుండె జబ్బులు స్క్రీనింగ్ పరీక్షలు, ఎకోకార్డియోగ్రామ్, రక్త పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ పీవీ రామారావు, డాక్టర్ ముదస్సిర్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ అమర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. బుర్రిపాలెం గ్రామాన్ని మోడల్ హెల్త్ విలేజ్‌గా తయారు చేయాలన్న ఉద్దేశంతో సూపర్‌స్టార్ మహేష్ బాబుతో కలసి పని చేస్తున్నామని డాక్టర్ పీవీ రామారావు తెలిపారు.

ఎంపీడీవోగా శోభారాణి సేవలు ప్రశంసనీయం



రేపల్లె రూరల్: ఎంపీడీవోగా శోభారాణి సేవలు ప్రశంసనీయమని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన శోభారాణికి మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పలువురు ఎంపీడీవోగా శోభారాణి సేవలను కొనియాడారు. అనంతరం దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీవో డీవీఎల్‌వీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

వేమూరు: జూన్ నుంచి కార్డుదారులకు రేషన్ డీలర్లే నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తారని, ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ సుశీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి పంపిణీ ప్రారంభమవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పంపిణీ చేస్తారని తెలిపారు. దివ్యాంగులకు, రేషన్ షాప్‌కు రాలేని వారికి డీలర్లే సరుకులు డోర్ డెలివరీ చేయాలని ఆమె సూచించారు. షాప్‌లో కార్డుదారుల వివరాలు, స్టాక్ పట్టిక తప్పని సరిగా ప్రదర్శించాలని, నిబంధనలు అతిక్రమించే డీలర్లపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

తోపులాటలు.. వాగ్వాదాలు..!!

- రసాభాసగా మారిన తెనాలి కౌన్సిల్ సమావేశం
- సంబంధంలేని అంశాలు లేవనెత్తిన టీడీపీ కౌన్సిలర్లు
- అడ్డుకున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు
- ఇరువర్గాల మధ్య తోపులాట
- మధ్యలోనే సమావేశాన్ని ముగించిన చైర్‌పర్సన్

తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం రసాభాసగా ముగిసింది. ...ని అంశాన్ని టీడీపీ కౌన్సిలర్లు లేవనెత్తి దానిపై చర్చకు పట్టుబట్టారు. ఇది తమ పరిధిలోని కాదని కమిషనర్ ప్రకటించినా వారు శాంతించక పోగా చివరకు వాదనకు దిగారు. ... కౌన్సిలర్లు ... సైతం పాల్పడ్డారు. ... చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక సమావేశాన్ని ముగించారు.



సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్

సంబంధం లేని అంశంపై...

తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. అజెండాలోని మొదటి అంశం చదవటం పూర్తి కాగానే వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య లేచి గాలివానలకు పడిపోయిన చెట్లను అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఒకరు బయటకు పంపి సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు. విచారణ జరుపుతామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఇంతలో టీడీపీ కౌన్సిలర్లు తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, పసుపులేటి త్రిమూర్తిలు లేచి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మించేందుకు కాంట్రాక్టర్లు పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. అలాగే ఇసుక, ఇనుము సరఫరాలో కూడా అవినీతి జరిగిందని దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు.



వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టీడీపీ కౌన్సిలర్ త్రిమూర్తి



టీడీపీ- వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ల వాగ్వాదం



ఇరువర్గాల వారిని శాంతింపజేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు

ఆ... అంశం మునిసిపల్ పరిధి కాదు

ఇది తమ పరిధిలోది కాదని, కేవలం లబ్ధిదారుల ఎంపిక మాత్రమే మున్సిపాలిటీ చూసిందని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. అయిన శాంతించని టీడీపీ కౌన్సిలర్లు సమాధానం చెప్పాలని పట్టు బట్టారు. ఇంతలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య లేచి మున్సిపాలిటీకి సంబంధం లేని అంశాలు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. దీనివల్ల సమయం వృధా అవుతుందన్నారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు అతడిపై వాగ్వివాదానికి దిగారు. కోటయ్య చెప్పిన దానిలో తప్పు ఏముందంటూ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ తోట రఘురామ్ అనటంతో టీడీపీ కౌన్సిలర్లు అతడివైపు దూసుకువచ్చారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేసి చైర్‌పర్సన్ వెళ్లిపోయారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, చైర్‌పర్సన్ రాధిక భర్త తాడిబోయిన రమేష్ అక్కడకు వచ్చి కౌన్సిల్‌ను సజావుగా జరిగేందుకు సహకరించాలని టీడీపీ కౌన్సిలర్లను కోరారు.

టీడీపీ కౌన్సిలర్ల వాదన!

గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందంటూ దుర్భాషలాడటంతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌పై టీడీపీ కౌన్సిలర్లు వాదనకు దిగారు. దీంతో స్వల్ప తోపులాట జరిగింది. ఇంతలో కొందరు కౌన్సిలర్లు అందరినీ శాంతింపజేశారు. సమావేశం పుఃన ప్రారంభమైన సమయంలో టీడీపీ కౌన్సిలర్లు ఇళ్ల నిర్మాణాలపై చర్చకు పట్టుబట్టడంతో అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, ఇన్‌చార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు పంపిణీ

తెనాలిరూరల్: పట్టణ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు చెక్కులను శనివారం సాయంత్రం అందజేశారు. తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ. 15 లక్షల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధికింద అందజేశారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తాడిబోయిన హరిప్రసాద్, మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్‌కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ భర్తపై కేసు

తెనాలిరూరల్: మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై పోలీసు కేసు నమోదైంది. తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక భర్త తాడిబోయిన రమేష్ తనతో పాటు ఇతర కౌన్సిలర్లపై దాడికి ప్రయత్నించారని టీడీపీ కౌన్సిలర్ బోయపాటి అరుణ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగనన్న కాలనీల గురించిన చర్చ జరుగుతుండగా రమేష్ దూసుకొస్తూ దూషిస్తూ చంపుతానని బెదిరించారని ఆమె ఆరోపించారు. దీనిపై పోలీసులు 506, 509 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు.

జూదరుల అరెస్టు

అమర్తలూరు(వేమూరు) : అమర్తలూరు మండలంలోని పెదపూడిలో శనివారం పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవితేజ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 880 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

యోగాకు సమయాన్ని కేటాయించాలి



రేపల్లె: ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని ఎంపీడీవో ఎం.శోభారాణి సూచించారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా మండలంలో పేటేరు సచివాలయంలో సిబ్బందికి శనివారం నిర్వహించిన యోగా శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడారు. యోగాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల అదుపుతో పాటు మానసిక రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. తమతో పాటు కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు సైతం నిత్యం కొంత సమయం యోగాకు కేటాయించే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీసీఎస్ కొలువులకు ఏఎస్ఎన్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో శివకుమార్, రామ్‌చంద్

తెనాలి: ప్రపంచంలోనే అత్యంత ఎక్కువమంది ఐటీ ఉద్యోగులు కలిగిన టీసీఎస్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీ బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బీసీఏ ఫైనలియర్ విద్యార్థులు 48 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరంతా టీసీఎస్‌లో రెండు విభాగాలైన టీసీఎస్ ఇగ్నైట్ టీసీ ఎస్ స్మార్ట్ హైరింగ్‌లో పనిచేస్తారనీ, ఆగస్టు నుంచి వీరు ఉద్యోగాల్లో చేరతారని ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం కాలేజీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఐటీ ఉద్యోగాలకు మాంద్యం నెలకొన్న నేటి పరిస్థితుల్లో తమ విద్యార్థులు 48 మంది ఎంపికవడం గర్వకారణమన్నారు. కాలేజీలో జీవన కళలు, కంపెనీలకు అవసరమైన వివిధ కోర్సుల్లో శిక్షణ, సర్టిఫికెట్ కోర్సులు చేయించటం కారణంగానే తమ విద్యార్థులు ఐటీ ఉద్యోగాల ఇంటర్వ్యూల్లో నెగ్గగలుగుతున్నారని చెప్పారు. కాలేజీ స్థాపించిన లక్ష్యాల సాధనకు ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ, ఐటీ ఇండస్ట్రీలో వస్తున్న మార్పులను, కొత్తగా వస్తున్న టెక్నాలజీస్‌ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను టెక్నికల్ స్కిల్స్ వైపు కూడా పూర్తిస్థాయిలో ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, 24/7ఏ ఐ వంటి ప్రముఖ వర్చువల్ ప్లాట్‌ఫామ్స్‌తో అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తుచేశారు.

వైభవంగా ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట



ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం



ఓంకారేశ్వరస్వామి మూలవిరాట్

తెనాలి: స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని ఓంకార ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన శ్రీపార్వతీ సమేత శ్రీఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ నిధులు, దేవదాయ ధర్మదాయ శాఖ, దాతల సహకారంతో ఆశ్రమంలో పరివార దేవత, శిఖర, ధ్వజస్తంభ, శ్రీ శరభ సాళ్వేశ్వర స్వామి, శ్రీ పార్వతీ సమేత ఓంకారేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట ఉదయం 8.19 గంటలకు జరిపారు. శైవాగమ పండితుడు మామిళ్లపల్లి మృత్యుంజయ ప్రసాద్ శివాచార్య నేతృత్వంలో పండితులు ఆగమోక్తంగా ప్రతిష్టా కార్యక్రమాన్ని జరిపారు. జూన్ 29 తేదీ నుంచి ప్రారంభమైన ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం యంత్ర బింబ, ధ్వజప్రతిష్ట, కళాన్యాసం ,ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. తాళ్లాయపాలెం శ్రీశైవ పీఠాధిపతి శ్రీ శివస్వామి, ఒంగోలులోని సంతు సదానంద గౌరవాధ్యక్షురాలు మహా విద్యానందగిరి మాతాజీ పాల్గొన్నారు. శివ స్వామీజీ, మాతాజీ భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఆశ్రమం కార్యనిర్వహణాధికారి అవుతు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో తెనాలి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి హరిప్రసాద్, తెనాలి డివిజన్ దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎస్.శారదాదేవి, పలువురు ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

త్రీ టౌన్ సీఐపై చర్యలు తీసుకుంటే సహించం

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్



మాట్లాడుతున్న యాదవ సంఘీయులు

తెనాలిరూరల్: కానిస్టేబుల్‌పై దాడి చేసిన యువకులపై పోలీసులు శాఖా పరంగా కౌన్సెలింగ్ ఇచ్చారని, అటువంటిది వారిపై కొన్ని దళిత, ప్రజా సంఘాలు కులాలను ఆపాదించి రచ్చ చేయడం సమంజం కాదని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెనాలిలో శనివారం సాయంత్రం యాదవ సంఘీయులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీ చేసినా, సస్పెండ్ చేసినా రాష్ట్రంలోని యాదవులందరూ రాజకీయపార్టీలకు అతీతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో తెల్లగడ్ల వెంకటరావు , కరేటి కృష్ణ, తాడిబోయిన బోసు, మైలా వీరాంజనేయులు, సుబ్బరాజు యాదవ్, చుక్కపల్లి రత్నాకర్, పోలిశెట్టి సాయి, మైలా బాలకృష్ణ, కొండపు వెంకట్, తెల్లగడ్ల భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక నాయకుడు జెట్టి బాల రాజు

దుగ్గిరాల: ప్రజాసమస్యల పరిష్కారం కోరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక నాయకుడు జెట్టి బాలరాజు కోరారు. శనివారం సీపీఎం దుగ్గిరాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం భూమి లేని రైతులకూ వర్తింపచేయాలని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సత్వరం అమలు చేయాలని, ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2న ధర్నా చేయనున్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వై.బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, నార్ల వెంకట రామయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి నాదెండ్ల మనోహర్



వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలిటౌన్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం రూరల్ మండలం కఠెవరం, నందివెలుగు గ్రామాల్లో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సామాజిక భద్రత పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, కఠెవరం సర్పంచ్ బండికళ్ల ప్రసాద్, నందివెలుగు సర్పంచ్ దూళ్ళిపాళ్ళ పవన్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సుబ్బారావు సేవలు ప్రశంసనీయం



డీఈ సుబ్బారావును సన్మానిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్న, తదితరులు

తెనాలి అర్బన్: సుబ్బారావు సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్నలు పేర్కొన్నారు. మున్సిపల్ డీఈ రావూరి సుబ్బారావు వీడ్కోలు సభను కౌన్సిల్ హాల్‌లో శనివారం సాయంత్రం నిర్వహించారు. డీఈగా ఆయన అందించిన సేవలను అభినందించారు. శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి, ఇన్‌చార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, డీఈ శ్రీనివాసరావు, మేనేజర్ విల్సన్ జయకర్, ఆర్‌వో రాంప్రసాద్, ఏసీపీలు శివన్నారాయణ, వాణి, పలువురు మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, డీఈ కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

పొగాకుతో పలు రకాల ఆరోగ్య సమస్యలు



దుగ్గిరాల: దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ ఇందిర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31న పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తారని, పొగాకులోని నికోటిన్ అనే రసాయనిక పదార్థం వల్ల శారీరక, మానసిక సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్, మానసిక ఒత్తిడి, రక్తపోటు వంటి సమస్యల వల్ల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు. ఆశా వర్కర్లు ఎన్‌సీడీ ప్రోగ్రాం ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు నోటిలో ఉండే నల్లటి మచ్చలు గుర్తించి, ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేస్తారన్నారు. తద్వారా ముందుగా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్‌చైర్లు పంపిణీ



దివ్యాంగులకు వీల్‌చైర్స్ అందజేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సభ్యులు

తాడేపల్లి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్, పిడుగురాళ్ల లైమ్ సిటీ రోటరీ క్లబ్స్ షేర్ ప్రాజెక్ట్‌లో భాగంగా తాడేపల్లిలోని పలువురు దివ్యాంగులకు వీల్‌చైర్స్ వారి నివాసాలకు శనివారం వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ జొన్న రాజేష్, క్లబ్ అధ్యక్షుడు రమేష్‌బాబు మాట్లాడుతూ తాడేపల్లి పట్టణ పరిధిలోని బోసుబొమ్మ సెంటర్, ప్రకాష్‌నగర్, ఎర్రబాలెం ప్రాంతాల్లో ప్రత్యేక వ్యక్తులను గురించి ఐదు వీల్‌చైర్స్ అందజేశామని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సెక్రటరీ సుకుమార్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ రామకృష్ణ శెట్టి, డైరెక్టర్లు గోపు నాగరాజేష్, జొన్న కిషోర్, తెలుగుదేశం నాయకులు ఇట్టా భాస్కర్, శివనాగేశ్వరరావు, సూరగాని కిరణ్, దుర్గారావు, సాయిచంద్, రాంబాబు, కిరణ్ జనసేన నాయకులు ఆకుల అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి దేవస్థానం ఈఓగా సునీల్ కుమార్



మంగళగిరి టౌన్: మంగళగిరి నగరపరిధిలో వేంచేసియున్న శ్రీ నరసింహస్వామి దేవస్థానం నూతన ఈఓగా కోగంటి సునీల్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులోని మహంకాళీ అమ్మవారి దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వర్తించిన సునీల్‌కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన రామకోటిరెడ్డి ఉద్యోగ విరమణ కావడంతో శుక్రవారం ఆయన్ను దేవస్థాన అధికారులు రిలీవ్ చేసినట్లు తెలిపారు.

కాపు కార్పొరేషన్ చైర్మన్‌ను కలసిన ప్రజా కాపునాడు నేతలు

తాడేపల్లి రూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా కాపునాడు నాయకులు శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయలలో చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రజా కాపునాడు నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన సుబ్బారాయుడు సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి కాపునాడు అధ్యక్షుడు పుల్లెపు భాస్కరరావు, ప్రచార కార్యదర్శి అడపా నరేష్, ఉప కార్య నిర్వాహక కార్యదర్శి మొలబంటి వెంకటేష్ పాల్గొన్నారు.